manachourasta

# మన చౌరాస్తా

The Complete News way



శ్రీలీల.. జాక్‌పాట్ కొట్టేసింది..

సినిమా పేజీలో...

సంపుటి : 01 | సంచిక : 181 | మంగళవారం | 17.12.2024



# వణుకుతున్న బోథ్..

ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అంటే తెలంగాణ కాశ్మీర్‌గా పేరు.. చలికాలం వచ్చిందంటే చాలు ఇక్కడి వాసులు భయంతో వణికిపోతారు. ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోయి జనం తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఏడాది కూడా బోథ్ చలి పంజా విసురుతోంది. గడిచిన వారం రోజులుగా ఉష్ణోగ్రత 4 నుంచి 6 డిగ్రీలకు పడిపోవడంతో ఎటుచూసినా ఈగంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. చలి తీవ్రతను తట్టుకునేందుకు ఇలా చలి మంటలు వేసుకుంటున్నారు.

- మన చౌరాస్తా, బోథ్



# 8 మండలాలకు.. రూ.45 కోట్లు

- సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై గళం విప్పిన జనగామ ఎమ్మెల్యే
- బంగారం, ఇండ్లు కుదపెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేసిన పల్లా

2లో



# పారదర్శకంగా ఇండ్ల సర్వే

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3లో

General News



# 8 మండలాలకు.. రూ.45 కోట్లు

- సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై గళం విప్పిన జనగామ ఎమ్మెల్యే
- బంగారం, ఇండ్లు కుదపెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేసిన పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** సర్పంచుల బకాయిల చెల్లింపులపై స్పష్టమైన ప్రకటన చేయాలి.. బిల్లుల కోసం ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో సర్పంచుల పెండింగ్ బిల్లులపై ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. బిల్లుల కోసం గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నా లాభం లేదన్నారు. చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మహిళ పోలీసులు లేకుండా మహిళా సర్పంచ్ లను కూడా చూడకుండా జైళ్లకు తరలిస్తున్నారని వాపోయారు. జనగామ నియోజకవర్గ పరిధి 8 మండలాల్లో 127 గ్రామాల సర్పంచ్ లకు దాదాపు రూ.45 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ ఏడాది లో వాళ్లు ఒక్క రూపాయి కూడా రాలేదని వాపోయారు. బచ్చన్నపేట మండలం గంగాపురంలోని ఓ చిన్న గ్రామానికి చెందిన దళిత మహిళ మాజీ సర్పంచ్ కు రూ.7 లక్షలు రావాల్సి ఉందని, ఎన్నిసార్లు తిరిగిన ఒక్క రూపాయి రాలేదన్నారు. అదే మండలంలోని చిన్న రాంచర్లలో మాజీ సర్పంచ్ ఎండీ ఖలీల్ బేగంకు రూ.25 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ఆమె బిడ్డ పెళ్లి పెట్టుకుందని, పైసల్లేక ఇంట్లో ఉన్న మొత్తం బంగారం కుదవ పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే మండలంలోని నాగిరెడ్డి పల్లిలో భవాని అనే మాజీ సర్పంచ్ కూడా ఖర్చులకు తమ ఇల్లు కూడా కుదువా పెట్టుకుందని, సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే వాళ్లు బిల్లులు అడిగితే పట్టించుకోవడం లేదని వాపోయారు. మాజీ సర్పంచ్ లంతా చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, వారి ఇంట్లో పెళ్లిళ్లు, మిగితా శుభా కార్యాలు చేసే పరిస్థితిలో లేరన్నారు. తన నియోజకవర్గంలో సగం మంది మహిళా ప్రజాప్రతినిధులే ఉన్నారు. అందరూ పేదరికం చెందిన వారేనని నా నియోజకవర్గంలో ఉన్న 127 సర్పంచ్ ల బిల్లులను వారం రోజుల్లో ఇవ్వాలని కోరారు. బిల్లుల కోసం సెక్రటేరియట్ కు వెళ్తాద మనుకుంటే ఉదయం 4 గంటలకు అరెస్ట్ చేస్తారని, కనీసం మహిళ పోలీసులు లేకుండా మహిళా సర్పంచ్ లను కూడా చూడకుండా అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తున్నారని వాపోయారు. రజాకార్ల సమయంలో ఇంత నిర్బధం జరగలేదని, సర్కార్ వెంటనే సర్పంచ్ లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని కోరారు.



# యోగపై ప్రత్యేక శిక్షణ

**బోథ్, మన చౌరాస్తా :** ఆరోగ్య పాఠశాలలో యోగ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు నిత్య జీవితములో ఆరోగ్యంగా ఉండాలి అంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో మార్పు మొదలైనప్పుడు విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఆ సీజనల్ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాటన్నింటిని గురించి కూడా ఈ ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో విద్యార్థులకు తెలుపబడుతుంది. విద్యార్థులు ముఖ్యంగా నేడు చిన్న చిన్న విషయాలకి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఆత్మహత్యలకి పాల్పడుతున్న సందర్భాలు అనేకం ఇలా ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్న సందర్భంలో వారిలో దాగి ఉన్న శక్తిని, మనో నిబ్బరాన్ని వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం అనేది ఉపయోగపడుతుంది. ముఖ్యంగా నేడు పిల్లలు చరవాణి దగ్గరై వారి జీవితంలో సగభాగాన్ని కోల్పోతున్నారు అలాంటి వారిలో కూడా చరవాణి వల్ల జరిగే అనర్థాలు వాటి నుండి దూరంగా ఎలా ఉండాలి అనేది కూడా ఈ ఆరోగ్య పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేయడం జరుగుతుంది.అలాగే ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఆయుష్ విభాగం ద్వారా యోగా శిక్షణ ప్రత్యేక కార్యక్రమాలు కూడా ప్రారంభమయ్యాయి. యోగా వలన విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతో పాటు ఏకాగ్రత, శారీరకంగా దృఢంగా అయ్యేట్టు ఉపయోగపడుతుందని ఆలోచనతో అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా యోగ ఇన్స్పెక్టర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య పాఠశాలలో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఆయుష్ విభాగం డైరెక్టర్ వాణి ప్రత్యేక చొరవతో యోగ శిక్షణ వివిధ పాఠశాలలో యోగ ఇన్స్ట్రక్టర్లు విద్యార్థులకి యోగ శిక్షణ అందిస్తున్నారు. అలాంటి యోగా శిక్షణ తరగతులు నేడు బోథ్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత ద్వారా విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత యోగ కి సంబంధించినటువంటి వివిధ ఆసనాలు వేయించడం జరిగింది. యోగా వలన పిల్లల్లో ఆత్మన్యూనత ప్రభావానికి లోను కాకుండా కూడా ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడు ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.



## సంక్రాంతి నుంచి

# కొత్త రేషన్ కార్డులు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. సంక్రాంతి నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి వర్గ ఉప సంఘం వేశామని తెలిపారు. దాదాపు 36 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఆయన చెప్పారు. కొత్త రేషన్‌కార్డులకు దాదాపు రూ.956 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే.. ప్రస్తుతం రేషన్ కార్డుదారులకు ఇస్తున్న 6 కిలోలతో పాటు సన్నబియ్యం కూడా ఇస్తామని స్పష్టం చేశారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకారం

# ఉద్యోగాల భర్తీ

- శాసన మండలిలో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, మన చౌరాస్తా :** నోటిఫికేషన్ వేయడం అంటే ఉద్యోగం ఇవ్వడం కాదని గత పాలకుల విధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉద్యోగాల భర్తీపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 55,172 ఉద్యోగాలు భర్తీ చేశామని ఇందులో 54,573 మందికి నియామక ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్టు తెలిపారు. గత పది సంవత్సరాలపాటు ఉద్యోగ నియామకాలు లేక యువకులు అల్లాడిపోయారని.. ఉద్యోగాల కోసం యువత ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది సమయంలోనే 55 నుంచి 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలంలో గ్రూప్ వన్ పరీక్ష ఒక్కసారి కూడా నిర్వహించలేకపోయారు, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదు అన్నారు. మేము అధికారంలోకి రాగానే పాత ఖాళీలు కొత్తవి కలిపి గ్రూప్ వన్ నోటిఫికేషన్ విడుదల చేశాము. ఈ పరీక్షలను ఆపాలని కావాలనే కొద్దిమంది కోర్టుకు వెళ్లారు కానీ మేము ఇచ్చిన మాట ప్రకారం 563 పోస్టులకు పరీక్ష నిర్వహించాము, 11062 ఖాళీలతో డీఎస్సీ నిర్వహించి 10, 600 మందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు. ఉద్యోగ నియామక పరీక్షలన్నీ పారదర్శకంగా, ప్రశ్నాపత్రం లీక్ వంటివి లేకుండా చూసుకుంటూ ఖాళీలను భర్తీ చేసుకుంటూ పోతున్నామని వివరించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ప్రకారం దశలవారీగా భర్తీ చేస్తామన్నారు. . ఉర్దూ మీడియం లో బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి డీ రిజర్వేషన్ విధానం పరిశీలించాలని కొందరు సభ్యులు అడిగారు కానీ అందుకు అవకాశం లేదని తెలిపారు.

Local News



# పారదర్శకంగా ఇండ్ల సర్వే

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వే ప్రక్రియ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుతూ.. ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు..సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబంధించిన చిత్రాలను యాప్ లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# అర్హు లందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 17వ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం వార్డు స్పెషల్ అధికారి శ్రీకాంత్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హుల వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల మంజూరు చేస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రజలను మోసం చేసే ప్రభుత్వం మాది కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ కమలుద్దీన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పిట్టల సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బెజిడి కేశవులు, కందుల చంద్రకళ, కెమిడి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు గురువు శిష్యులు



**జనగామ, మన చౌరాస్తా :** హనుమకొండ బాక్సింగ్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్తాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ అబ్బాస్ 86 కేజీల విభాగంలో, టి.ప్రణయ్ 60 కేజీల విభాగంలో సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఒకేసారి తాను తన శిష్యుడు ప్రణయ్ బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 22, 23న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్తాయి బాక్సింగ్ పోటీల్లో తాము పాల్గొననున్నట్టు తెలిపారు.

## షాట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం



**బోథ్, మన చౌరాస్తా :** బోథ్ మండలం పిప్పల్ దారి గ్రామనికి చెందిన బండారి కమలాకర్ కి చెందిన నాలుగు క్వింటల పత్తి సోమవారం షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైందనీ పత్తి తో పాటు నాలుగు స్పింక్లర్స్ వ్యవసాయ పనిముట్లు అగ్నికి ఆహుతి కాగా సుమారు రూ.40 వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు బండారి కమలాకర్ కోరారు.



## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించండి

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో జరిగిన ప్రజావాణి లో కమిషనర్ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం 63 వినతులు వచ్చినట్లు తెలిపారు. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సీపీ రవీందర్ రాడేకర్ పాల్గొన్నారు.

General News



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆందోళన

లగచర్ల రైతులకు బేడీలు వేయడం పైన శాసనసభ లోపల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఆందోళన నిర్వహించారు. రైతులకు బేడీలు వేసిన ఫొటోలతో కూడిన ప్లకార్డులతో పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గడువులోగా పనులను పూర్తి కావాలి

- **బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్, మన చౌరాస్తా:** నిర్దేశిత గడువులోగా భద్రకాళి, వడ్డేపల్లి బండ్ లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను సోమవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన కమిషనర్ ఇప్పటివరకు పూర్తయిన పనుల తో పాటు పూర్తి చేయాల్సిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మిగిలిన పనులను ఈ నెల చివరి లోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వడ్డేపల్లి బండ్ ను



పరిశీలించిన కమిషనర్ పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని బండ్ పై బ్యూటిఫికేషన్ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ఈఈలు శ్రీనివాస్ సంతోష్ బాబు డిఈ రవి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

## మంచు కుటుంబంపై మూడు ఎఫ్ఐఆర్‌లు

**– రాచకొండ సీపీ సుధీర్‌బాబు**

**హైదరాబాద్, మన చౌరాస్తా :** మంచు కుటుంబంపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు చెప్పారు. ఇటీవల మంచు మోహన్‌బాబు, ఆయన చిన్న కొడుకు మంచు మనోజ్‌ల మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ ఒకరిపై ఒకరు తమ ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో మంచు ఫ్యామిలీ రచ్చ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌అయ్యింది.తాజాగా మంచు ఫ్యామిలీ వివాదంపై స్పందించిన రాచకొండ సీపీ.. మంచు కుటుంబంపై మూడు కేసులు నమోదయ్యాయని వాటిపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. లీగల్‌గా ఏది చేయాలో అది చేస్తామన్నారు. మోహన్‌బాబుకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని.. అయితే, ఈ నెల 24 వరకు మోహన్‌బాబు టైం అడిగారని తెలిపారు. కోర్టు టైం ఇచ్చింది కాబట్టి అరెస్ట్‌చేయలేదని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

## ఉమ్మడి వరంగల్‌ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలి

**మహబూబాబాద్, మన చౌఇరాస్తా :** ఉమ్మడి వరంగల్ జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయాలని సోమవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కోరారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారు తెలిపారు

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**కరీంనగర్, మన చౌరాస్తా :** సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఉన్నారు..

Health special



# చలికాలంలో గుండెను ఆరోగ్యంగా ఉంచే పండు

శీతాకాలంలో చల్లటి వాతావరణం కారణంగా చాలా మంది నారింజ పండ్లను తినడానికి వెనుకాడతారు. ఆరెంజ్ జ్యూస్ తాగితే జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తాయని చాలా మంది భయపడుతుంటారు.. కానీ చలికాలంలో వీటిని తీసుకోవడం వల్ల చాలా రకాలుగా మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చలికాలంలో నారింజ పండు, జ్యూస్ తీసుకోవటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. శీతాకాలంలో చలి కారణంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. ఈ సమస్యలను నివారించడానికి బలమైన రోగనిరోధక వ్యవస్థ అవసరం. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మనలో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. శీతాకాలంలో చలి కారణంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. ఈ సమస్యలను నివారించడానికి బలమైన రోగనిరోధక వ్యవస్థ అవసరం. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మనలో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నారింజ పండులో విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండులోని ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. ఇది మన శరీరంలోని జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి మనలను చలికాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ల బారి నుండి కాపాడుతుంది. పొటాషియం తక్కువగా ఉన్నప్పుడే గుండె సమస్యలు ఎక్కువగా వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. నారింజలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది హృదయనాళ వ్యవస్థ బలంగా ఉండటానికి, సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. నారింజ పండుతో గుండె ఆరోగ్యమే కాదు ఈ ప్రయోజనాలు కూడా సిట్రస్ జాతికి చెందిన ఈ పండ్లను తినడం వల్ల మన గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ నివారణకు కూడా నారింజ పండ్లు ఎంతో బాగా పనిచేస్తాయి. వీటిల్లో ఉండే డైటరీ ఫైబర్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. కిడ్నీలలో రాళ్లు రాకుండా కాపాడుతుంది. నారింజ రసంలో విటమిన్ సి, ఇ పుష్కలంగా ఉన్నాయి. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ముఖ ముడతలను తగ్గిస్తుంది. చర్మ కణాలను పునరుత్పత్తి చేస్తుంది. ఇది గాయాల వల్ల ఏర్పడే డార్క్ స్పాట్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. నారింజ పండులో ఉండే పోషకాలు మన కంటి చూపును కూడా మెరుగుపరిచి మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి.

# నిద్ర లేవగానే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?



**భారతదేశంలోని** చాలా కుటుంబాలు మధుమేహంతో బాధపడుతున్నాయి.. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ డయాబెటిస్ (మధుమేహం) బారిన పడుతున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. మధుమేహం అనేది ఒక సంక్లిష్ట వ్యాధి.. దాని బాధితులైన వ్యక్తులు తమ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవాలి.. లేకపోతే.. పెను సమస్యగా మారవచ్చు.. అయితే.. IజవీR ప్రకారం భారతదేశంలో 10 కోట్ల మందికి పైగా మధుమేహ రోగులు ఉన్నారు. అంటే.. ఈ వ్యాధి ఎంతలా విస్తరిస్తుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అనేది ఒక సాధారణ సమస్యగా మారింది.. ఇది మానవులకు సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీనిపై దృష్టి పెట్టకపోతే ముున్ముందు ప్రమాదకరంగా మారుతుందని పేర్కొంటున్నారు.. మధుమేహం వచ్చిన తర్వాత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే, శరీరం క్రమంగా బలహీనపడటం ప్రారంభమవుతుంది. జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ, సాధారణంగా పేలవమైన జీవనశైలి అనారోగ్యకరమైన ఆహారం దీనికి కారణం.. ఉదయాన్నే మీ శరీరంలో కొన్ని లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తే, రక్తంలో చక్కెర స్థాయి పెరిగిందని అర్థం చేసుకోవచ్చు.. ఉదయాన్నే నిద్ర లేవగానే ఎలాంటి లక్షణాలు మధుమేహం ప్రమాదాన్ని సూచిస్తాయో తెలుసుకోండి.. వికారం: రక్తంలో చక్కెర స్థాయి పెరిగినప్పుడు, రోగి ఉదయం మేల్కొన్న (నిద్ర నుంచి లేచిన అనంతరం) తర్వాత వికారం గురించి ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తాడు. ఇది మధుమేహానికి పెద్ద సంకేతం. మీరు క్రమం తప్పకుండా వాంతులు చేసుకోవడం, నీరసం లాంటివి ప్రారంభమైతే ఖచ్చితంగా గ్లూకోజ్ పరీక్ష చేయించుకోండి. అస్పష్టమైన దృష్టి: చాలా మంది నిద్ర నుంచి మేల్కొన్న తర్వాత అస్పష్టమైన దృష్టితో ఉంటారు.. కళ్లు సరిగా కనిపించవు.. అప్పుడు ఇది రక్తంలో చక్కెర స్థాయికి హెచ్చరిక సంకేతం. వాస్తవానికి, మధుమేహం కారణంగా, కళ్ళ లెన్స్ పెద్దదిగా మారడం ప్రారంభమవుతుంది, అటువంటి పరిస్థితిలో తక్కువ దృష్టి గురించి ఫిర్యాదు చేయడం సాధారణం. మీరు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గించినట్లయితే, మీ కంటి చూపు మళ్లీ మెరుగుపడుతుంది. నోరు పొడిబారడం: డయాబెటిక్ పేషెంట్లు ఉదయం నిద్ర లేవగానే నోరు పొడిబారినట్లు తరచుగా భావిస్తారు. మీరు ఉదయాన్నే అధిక దాహం అనుభూతి చెందడం ప్రారంభిస్తే, వెంటనే మీ రక్తంలో చక్కెర స్థాయిని తనిఖీ చేయండి.. ఇది ప్రమాదకరమైన సంకేతం.

# బఠానీలే అని లైట్ తీసుకోకండి



**బఠానీ** చాలా పోషకమైన కూరగాయ.. ఇందులో ఉండే క్యాల్షియం, విటమిన్ కె, ఫాస్పరస్ ఎముకలను స్ట్రాంగ్‌గా చేస్తాయి. బఠానీ తింటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏంటంటే? చలికాలంలో చాలా తాజా పండ్లు, కూరగాయలు మార్కెట్‌లో లభిస్తాయి సీజనల్ కూరగాయలు తినడం శరీరానికి మేలు చేస్తుంది. చలికాలంలో పచ్చి బఠానీలు మార్కెట్‌లో దొరుకుతాయి. ఈ పోషకమైన కూరగాయలు చలికాలంలో పుష్కలంగా లభిస్తాయి. అదేవిధంగా, కొన్ని ప్రదేశాలలో దీనిని బఠానీలు అని కూడా పిలుస్తారు. అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్న బఠానీలను మనం రోజువారీ ఆహారంలో వివిధ వంటకాల్లో ఉపయోగించుకుని ఆహార రుచిని పెంచుకోవచ్చు. చలికాలంలో బఠానీలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ బఠానీలను తొక్క తీసి ఫ్రీజర్‌లో నిల్వ ఉంచితే నెల రోజుల పాటు ఉపయోగించవచ్చు. బఠానీలు ప్రోటీన్లు, విటమిన్లు జ, ఖ, దీ6, ఫైబర్, ఐరన్ కలిగి ఉంటాయి. కూరగాయల తయారీ, పులావ్, బిర్యానీ, సూప్‌లు, సలాడ్‌లు, స్నాక్స్‌లు, పరాటాలు, సమోసాలు వంటి వివిధ వంటకాలలో దీనిని ఉపయోగిస్తారు. ఇది కూరగాయలు ఇతర ఆహారాలకు మరింత రుచిగా ఉంటుంది. బఠానీల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బఠాలనీలు తింటే మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందుతారు. అంతే కాకుండా బఠానీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉండేందుకు సహాయపడుతుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది. ఈ బఠానీలలో యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం ఉంటాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. దీనితో పాటు ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చలికాలంలో మీ ఆహారంలో బఠానీలు ఉండేలా చూసుకోండి. ఎందుకంటే బఠానీలలో కాల్షియం, విటమిన్ కె, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయి. బఠానీలలో లుటిన్, జియాక్సంతిన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, వృద్ధాప్యంతో సంబంధం ఉన్న సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

# శ్రీలీల జాక్ పాట్ కొట్టేసిందిగా..!

**మన చౌరాస్తా, సినిమా :** మాస్ మహారాజ్ రవితేజ సరసన ఒక సినిమా చేస్తున్న శ్రీలీల.. లేటెస్ట్ గా అక్కినేని బ్రదర్స్ ఇద్దరు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకున్నట్టు తెలుస్తుంది. యువ కథానాయకుల్లో శ్రీ లీల సంథింగ్ స్పెషల్ అనిపించుకునేందుకు బాగా ప్రయత్నిస్తుంది. పెళ్లి సందడితో తెలుగు తెరకు పరిచయమైన అమ్మడు ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న అమ్మడు.. మధ్యలో కొన్ని వరుస ప్లాపుల వల్ల కెరీర్ రిస్క్ లో పడేసుకుంది. సంక్రాంతికి వచ్చిన గుంటూరు కారం సినిమాలో నటించిన అమ్మడు ఆ సినిమాతో మంచి సక్సెస్ అందుకుంది. ఇప్పుడు మళ్లీ శ్రీలీల తిరిగి ఫామ్ లోకి వచ్చినట్టు అనిపిస్తుంది. ఈ మధ్యనే పుష్ప 2 సినిమాలో కిసిక్ సాంగ్ లో ఆ సత్తా చాటిన అమ్ముడు వరుస ఆఫర్లతో తన ఫాన్స్ ని ఖుషి చేస్తుంది. ఇప్పటికే మాస్ మహారాజ్ రవితేజ సరసన ఒక సినిమా చేస్తున్న శ్రీ లీల.. లేటెస్ట్ గా అక్కినేని బ్రదర్స్ ఇద్దరు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకున్నట్టు తెలుస్తుంది. నాగచైతన్య విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండు కాంబినేషన్లో వస్తున్న సినిమాలో శ్రీలీలని హీరోయిన్‌గా దాదాపు ఫిక్స్ చేసినట్టు తెలుస్తుంది. ఇద్దరు అక్కినేని హీరోలతో.. ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. దీంతోపాటు అక్కినేని అఖిల్ మురళీకృష్ణ కాంబినేషన్లో రాబోతున్న సినిమాలో కూడా శ్రీ లీల హీరోయిన్గా ఒకే అయినట్టు టాక్. ఒకేసారి ఇద్దరు అక్కినేని హీరోలతో శ్రీలీల బంపర్ ఆఫర్ కొట్టేసింది. అమ్మడు తిరిగి ఫామ్ లోకి వచ్చేందుకు ఈ సినిమాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని చెప్పొచ్చు. డాన్సుల్లో తనకు తిరుగులేదని ప్రూవ్ చేసుకుంటున్నా శ్రీలీల రాబోతున్న సినిమాల్లో నటిగా కూడా గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తుంది.



## 'సతీ లీలావతి'గా లావణ్య త్రిపాఠి

**మన చౌరాస్తా, సినిమా :** వైద్యమైన ప్రాతలతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయిక లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడి యోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. 'భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి)' తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం లావణ్య త్రిపాఠి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేసిన చిత్ర యూనిట్, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసింది. ఈ చిత్రంతో మరోసారి డిఫరెంట్ రోల్, ఎగ్జైటింగ్ కథాంశంతో మెప్పించటానికి లావణ్య త్రిపాఠి సిద్ధమయ్యారు. త్వరలోనే ఈ మూవీ చిత్రీకరణ ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం : మిక్కీ జె.మేయర్, సినిమాటోగ్రఫీ : బినేంద్ర మీనన్, మాటలు : ఉదరు పొట్టిపాడు, ఆర్ట్ : కోసనం విఠల్, ఎడిటర్ : సతీష్ సూర్య.



# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**
**9676 400 812**

